

సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,18 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## స్వచ్ఛత హీ సేవాలో

# జిల్లాను మేటిగా నిలుపుదాం

- ఎంపీ పురంధేశ్వరి
- స్వచ్ఛాంధ్ర నిర్మాణం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి
- మహాత్మా గాంధీ స్ఫూర్తితో ముందుకు వెళదాం : ఎమ్మెల్సీ సోము వీర్రాజు
- భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత హీ సేవా-2025 కార్యక్రమం అమలులో జిల్లాను అగ్రగామిగా నిలుపుదామని ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి,ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్సీ సోము వీర్రాజులు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయంనుంచి ఆజాద్‌చౌక్ వరకు స్వచ్ఛతాహిసేవా పురస్కరించుకుని భారీర్యాలీ నిర్వహించారు. జెండాఊపిఎంపీ పురంధరేశ్వరి ర్యాలీని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ కీర్తిచేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు,ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధం,పరిసరాల పరిశుభ్రత,సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం,త్రిబుల్ ఆర్"రెడ్యూస్డ్-రీయూజ్-రీసైకిల్" ,స్వచ్ఛ భారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ సెప్టెంబర్ 17నుంచి దేశవ్యాప్తంగా 15రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు ఘనంగా ప్రారంభించడం జరిగిందనీ, అక్టోబరు 2వ తేదీ గాంధీ జయంతితో ముగుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత హీ సేవాకార్యక్రమాలను విస్తృతంగా చేపడతామన్నారు. పారిశుధ్య నిర్వహణకు ప్రజారోగ్య కార్మికులుఉన్నప్పటికీ ప్రజల భాగస్వామ్యం ఉంటేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్వచ్ఛత హీసేవా కార్యక్రమాన్ని నేటి నుండి అక్టోబరు 2వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన

- తరువాయి 2లో..

# పేదల పెన్నిధి, పేదల పక్షపాతి చంద్రబాబు

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ వనమాడి కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు పెద్దన్నగా, పేదల పెన్నిధిగా, పేదల పక్షపాతిగా పాలన సాగిస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్‌లను బుధవారంజగన్నాధపురం క్యాంపు కార్యాలయం నందుబాధితకుటుంబాలకుకొండబాబు అందజేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పాలన సాగిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే కాకినాడ అర్బన్ నియోజకవర్గం నందు పలుదఫాలుగా సుమారు రూ.5కోట్లు రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్‌లను బాధిత కుటుంబాలకు అందించి ఆదుకోవడం జరిగిందని,నేడు13మంది లబ్ధిదారులకు సుమారు 7,25,000 రూ.చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండేదని, గత పాలకులు వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలుకాని, మరియు అత్యవసర పరిస్థితుల్లో వైద్యచికిత్స చేసుకున్నపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గదుల సాయిబాబా, ఎస్.కె.రహీమ్,

- తరువాయి 2లో..

# జిల్లా అభివృద్ధిలో తమదైన ముద్ర చూపాలి

- నూతన జిల్లా కలెక్టర్ కీర్తితో ఎంపీ దగ్గుబాటి
- ఎంపీ పురందేశ్వరికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన కలెక్టర్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కొత్తగా కలెక్టర్‌గా బాధ్యతలుస్వీకరించిన శ్రీమతి కీర్తిచేకూరి బుధవారం ఉదయం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధరేశ్వరి వారిని

- తరువాయి 2లో..



# మహిళ ఆరోగ్యవంతంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది..

- పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్

**అమలాపురం,మేజర్‌న్యూస్:**మహిళ ఆరోగ్యవంతంగా ఉంటేనే కుటుంబం అంతాఆరోగ్యంగా ఉండి సమాజమంతా ఆనందంగా ఉంటుందనేభావనతో స్వస్థనారి స్వస్తిక్‌పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్రం తీసుకుని వచ్చిందని స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ప్రధానమంత్రి స్వస్థ నారి స్వస్తిక్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్, స్థానిక శాసనసభ్యులు అయితా బత్తులఆనందరావులు ప్రారంభించారు.పార్లమెంట్‌సభ్యులు మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలద్వారా

- తరువాయి 2లో..

## ఇద్దరు వ్యక్తులు

# దారుణ హత్య..

-మరొకరిపై హత్యాయత్నం
-అనుమానితులను విచారిస్తున్నాం
-పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ఇద్దరు వ్యక్తులను దారుణంగా హత్య చేసి బావిలో పడేసి మరొకరిపై హత్యాయత్నం చేసిన ఘటన గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ తెలిపిన వివరాలప్రకారం... ఇద్దరు వ్యక్తుల హత్య మరియు ఒకరిపై హత్యాయత్నం జరిగిన ఘటనపై గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన రంపం శివ దుర్గ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం...16 సెప్టెంబర్ 2025 తేదీన సుమారు 8 గంటల సమయంలో ముద్దాయి అయినటువంటి

- తరువాయి 2లో..

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్

- కూటమి ప్రభుత్వం,రాష్ట్ర ప్రజలపై ఏడుకొండల వారి మెండైన దీవెనలు ఉండాలి



**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** తిరుమల శ్రీవారిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం దర్శించుకున్నారు. తిరుమలేశుని దర్శనానికి విచ్చేసిన మంత్రిసుభాష్‌కు ఆలయ అధికారులు, పండితులు ఘనంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.మంత్రి సుభాష్‌తోపాటు యానం ఎమ్మెల్యే అశోక్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు

- తరువాయి 2లో..

# కేంద్ర ప్రభుత్వము నుంచి అన్ని భాషలకు సముచిత ప్రాధాన్యత

– కవికొండల

**కాకినాడ, మేజర్ న్యూస్ :** హిందీ దివస్ సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికార భాషా విభాగం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 5వ అఖిల భారత అధికార భాషా సదస్సును 14-15 సెప్టెంబర్, 2025 ఘనంగా నిర్వహించారు. ఇందులో హిందీ మరియు భారతీయ భాషల సమన్వయముపై ప్రత్యేక సమీక్షలు జరిపారు. రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన విశేషాలను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ, కాకినాడ అధికార ప్రతినిధిగా పాల్గొన్న కవికొండల వెంకట రత్న వరప్రసాద్, పవన్ కుమార్ మరియు నరేష్ తెలిపారు. కాకినాడకు బుధవారం చేరుకున్న ఆయన సమావేశం తాలూకు అంశాలను వివరించారు.





కేంద్ర హోంమంత్రి అమిత్ షా హిందీ దివస్ గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో 5వ అఖిల భారత రాజభాషా సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజ్యసభ ఎంపీ దినేష్ శర్మ మరియు శాస్త్రవేత్త ఆనంద్ రంగనాథన్ ప్రసంగించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన 7,000 మందికి పైగా అధికారులు హాజరైన ఈ సమావేశంలో అధికారిక పనిలో హిందీ వాడకాన్ని పెంపొందించడం మరియు ఇతర భారతీయ భాషలతో సామరస్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంవత్సరం కార్యక్రమం పరిపాలనకు మించి సైన్స్, టెక్నాలజీ, న్యాయం మరియు పోలీసింగ్ రంగాలలో హిందీ పాత్రను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది. ప్రజా అనుసంధానం మరియు జాతీయ గర్వానికి సాధనంగా హిందీ మరియు ఇతర భారతీయ భాషలను ప్రోత్సహించడానికి ఈ సమావేశం ఒక వేదికగా నిలిచింది అన్నారు. హిందీ మరియు ఇతర భారతీయ భాషల మధ్య ఎటువంటి వైరుధ్యం లేదని, అవి ఒకదానికొకటి పరిపూరకంగా ఉన్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారన్నారు. ప్రభుత్వం బహుభాషా అనువాద సాధనం సారథి వేదిక మరియు ప్రతిష్టాత్మక డిజిటల్ హిందీ ఎన్సైక్లోపీడియా ప్రాజెక్ట్ హిందీ శబ్ద సింధు కోష్ వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. 2029 నాటికి హిందీ శబ్ద సింధు కోష్ ప్రపంచంలోనే అతిపెద్ద నిఘంటువుగా మారుతుందని హోంమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. సాంస్కృతిక గుర్తింపును కాపాడుకోవడానికి తల్లిదండ్రులు ఇంట్లో తమ మాతృభాషను మాట్లాడటం యొక్క ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. 2021 నుండి, హిందీ మరియు ఇతర భారతీయ భాషల మధ్య సంభాషణను బలోపేతం చేయడానికి ఢిల్లీ వెలుపల అఖిల భారత రాజభాష సమ్మేళనం నిర్వహించబడుతోంది. సెప్టెంబర్ 14, 1949న భారత గణతంత్రం యొక్క అధికారిక భాషగా దేవనాగరి లిపిలో హిందీని స్వీకరించిన జ్ఞాపకార్థం ఏటా సెప్టెంబర్ 14న హిందీ దివస్ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. రాజ్‌భాష సమ్మేళనమును కేంద్ర అధికారిక భాషా విధానం అమలును సమీక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారిక భాషా విభాగం నిర్వహించిన సమావేశంగా ప్రస్తావించారు. హిందీ మరియు ఇతర గుర్తింపు పొందిన భారతీయ భాషల మధ్య సజావుగా అనువాదాన్ని సులభతరం చేయడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన డిజిటల్ సాధనం ప్రోత్సహిస్తుందని వర ప్రసాద్ తెలిపారు. హిందీ శబ్ద సింధు కోష్ భాషను మరింత బహుముఖంగా మార్చడానికి సాంకేతిక మరియు శాస్త్రీయ పరిభాషతో సహా హిందీ పదాల విస్తారమైన రిపోజిటరీని సృష్టించడానికి ఒక సమగ్ర డిజిటల్ ప్రాజెక్ట్ ను అమలు చేస్తున్నారని వివరించారు. ప్రముఖ హిందీ వక్త ఉత్తరాఖండ్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నవీన్ చంద్ర లోహనీతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్ జన్మదినం సందర్భంగా తీపర్రులో మెగా మెడికల్ క్యాంపులు

**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు కందుల దుర్గేష్ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం పెరవలి మండలం తీపర్రు గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి మెగా మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుండెకు సంబంధించిన శిబిరం, దంత వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరం, జనరల్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్ నందు జనసేన నాయకులు ప్రత్తిపాటి ప్రసాద్, షేక్ రంజిత్ కుమార్, ఈతకోట సత్యనారాయణ, మన్యం నాగరాజు, సముద్రాల నరసింహమూర్తి, దాయన హరి, గంధం శీను, టిడిపి సీనియర్ నాయకులు నందమూరి నారాయణరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు మొగ్గలపు సీతారాం, బిజెపి నాయకులు సింహాద్రి సత్యనారాయణ, బోగవల్లి సత్యనారాయణ, కరుటూరి సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ భాను తేజ హాస్పిటల్ తణుకువారు,శ్రీ ప్రభ ఐ కేర్ కంటి వైద్యులు తణుకువారు, రత్నం



మల్టీస్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ పెనుగొండ వారు,ఉష కార్డియాట్ కార్డియాక్ సెంటర్ ప్రముఖ గుండె వైద్యులు విజయవాడ వారు ఈ కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి వీర మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 150 మంది ప్రజలు ఈ మెడికల్ క్యాంపులకు హాజరై సద్వినియోగం చేసుకున్నారు.

# మహిళ ఆరోగ్యవంతంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది..

మొదటిపేజి తరువాయి

మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్తి వారి సశక్తి పరివార్ అభియాన్ అనే సరికొత్త కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణను మెరుగు పరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేయడం అనే దృఢమైన లక్ష్యంతో ఈ స్కీము ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శిబిరాలు, అదేవిధంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. ఆరోగ్య శిబిరాల్లో పొందిన సేవల వివరాలను ఆన్లైన్లో సమయానుసారంగా నమోదు చేస్తారని తెలిపారు.

అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ఆరోగ్య సంరక్షణ వాటాదారులు ముందుకు వచ్చి ఈ జన్ భాగీ దారీ అభియాన్లో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డ్, హెల్త్, ఆయుష్మాన్ భారత్ కార్డులతో హాజరు కావాలని వారు సూచించారు.

ఆధార్ ఐడి క్రియేషన్ చేస్తూ ప్రధాన మంత్రి జనఆరోగ్య యోజన, పీఎం వందన యోజన పథకాల అవగాహన పెంపొందిస్తూ పథకాల నమోదు ప్రక్రియ చేపడతారన్నారు. ఇప్పటికే ఆధార్ ఐడి నమోదు ప్రక్రియ దాదాపుగా వచ్చిందని, త్వరలో ఆధార్ ఐడి ద్వారా హెల్త్ ప్రొఫైల్ ఆన్లైన్లో వస్తుందని, ఆ ప్రకారం వైద్య సేవలను మరింత సులభతరంగా అందించ వెసులుబాటు త్వరలో రానున్నదన్నారు. జిల్లావ్యాప్తంగా 560 శిబిరాలని ఏర్పాటు చేశారని, ప్రతి నియోజకవర్గంలో రోజు వారీగా ఆరోగ్య శిబిరాలు ఉంటాయన్నారు.

స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఇతర ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక సేవలు అందిస్తారన్నారు. శిబిరాల్లో హెల్త్ కియో స్కులు, హిమోగ్లోబిన్, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్, ప్రసూతి, పిల్లల ఆరోగ్య పరీక్షలు, రక్తదాన శిబిరాలు, పోషకా హారం, వయో వందన కార్డులు వంటి సేవలు అందిస్తారన్నారు.స్వస్థ నారి స్వస్తిక్ పరివార్ అభియాన్ ప్రతిజ్ఞను డాక్టర్ దుర్గారావు దొర అధికారులు ప్రజా ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ లీనా, డిసిహెచ్ఎస్. డాక్టర్ కార్తీక్, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, నాయకులు యాళ్ల దొరబాబు, మెట్ల రమణబాబు, అదనపు డిఎం అండ్ హెచ్ఓ భరత్ లక్ష్మి, డిఐఓ బి.వి.వి.సత్యనా రాయణ, డాక్టర్ సుమలత, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్రావు, వైద్యులు టీ.కే. శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవాలో జిల్లాను మేటిగా నిలుపుదాం

మొదటిపేజీ తరువాయి

కల్పిస్తూ ఇటువంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని కోరారు. అప్పుడే గాంధీజీ కలల కన్న స్వచ్ఛ భారత్ సాధ్యమవుతుందని వివరించారు. ఎమ్మెల్సీ సోమువీర్రాజు మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రతిఏడాది స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశుభ్రత అంటే మన కుటుంబం,మన సమాజాను అనారోగ్య సమస్యల నుండి రక్షించుకోవడమే అన్నారు. స్వచ్ఛత హి సేవాను అందరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛ రాజమహేంద్రవరం నిర్మాణం ప్రజల సహకారంతోనే సాధ్యమని చెప్పారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించడమే మన అందరిపై ఉన్న గురుతరమైన బాధ్యత అనిపేర్కొన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట రమణ, సెక్రటరీ శైలజ వల్లి, ఎంహెచ్ఓ వినూత్న, సిటీ ప్లానర్ కోటయ్య, మేనేజర్ ఎం.డి. అబ్దుల్ మాలిక్, రెవిన్యూ ఆఫీసర్ సీహెచ్. శ్రీనివాసరావు, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి, పేదల పక్షపాతి చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

చింతలపూడి రవి, పిర్ల లక్ష్మీ ప్రసన్న, పొంగా బుజ్జి, ముత్యాల రాణి, పాలిక నాని, అమలకంటి బలరాం, నీలకాయల సన్నీ కిరణ్, రెడ్డనం సత్తిబాబు,దంగేటిసతీష్,బొల్లోజు ఉమా,కోలా ఎల్లారావు, విస్సంశెట్టి బాబ్జి,కాళ్ళ సత్తిబాబు, చౌదరి, పెదపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో తమదైన ముద్ర చూపాలి

మొదటిపేజీ తరువాయి

మర్యాదపూర్వకంగా కలిసి, పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి ఎంపీ అభినందనలు తెలుపుతూ జిల్లా అభివృద్ధిలో తమదైన ముద్ర వేయాలని సూచించారు. 2027లో రానున్న మహా గోదావరి పుష్కరాలు నేపథ్యంలో రాజమహేంద్ర వరం నగర పరిధిలో, జిల్లాలో సమగ్ర అభివృద్ధి చేయాలని,ఆదిశగాచర్యలుతీసుకోవాలని పేర్కొన్నారు.

## ఇద్దరు వ్యక్తులు దారుణ హత్య..

మొదటిపేజీ తరువాయి

రంపం గంగాధర్ తాను అతని బంధువులైన రంపంశ్రీనివాస్ మరియు తోరాటి సూరిబాబు అను వ్యక్తులకు ఇవ్వవలసిన బాకీలు నిమిత్తం మాట్లాడాలని పథకం ప్రకారం వారిని ఊరి శివారు మొగిలి చిన్న పొలంలోని బావి వద్దకు తీసుకుని వెళ్లి...అక్కడ వారిద్దరిని నూతిలోపడేసి, హతమార్చి అనంతరం మరొకవ్యక్తి కుంపట్ల సూరిబాబును కూడా అతనికి ఇవ్వవలసిన బాకీని ఇస్తానని పిలిపించి ముద్దాయి బండిపై ఎక్కించుకుని రాత్రి పదకొండు గంటల సమయంలో ఊరు శివారులోని తాటిపర్తి పుంత రోడ్డులో గల శుద్ధగడ్డ వాగు వద్దకు తీసుకుని వెళ్లి అతనిని సెల్ఫోన్ పడిపోయిందని వెతుకుతున్నట్టుగా నటించి చంపడానికి ప్రయత్నించగా... సదరు వ్యక్తి తప్పించుకుని పారిపోయినట్లు జరిగిన విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఘటనలో మృతులు తాటి పర్తి గ్రామానికి చెందిన రంపం శ్రీను(51), తొరాటి సూరిబాబు (44), హత్యాయత్నం లోని బాధితుడు కుంపట్ల సూరిబాబు అలియాస్ బాబ్జి(36) గా గుర్తించడం జరిగిందని, శవ పంచనామా అనంతరం పిఠాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నకు పోస్టుమార్టం నిమిత్తం తరలించడం అయినదన్నారు. అనుమానితులను విచారిస్తున్నట్లు తెలిపారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్

మొదటిపేజీ తరువాయి

నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగాసంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమపాళ్లలో సంపూర్ణంగా అమలు జరుగుతున్నాయన్నారు. సూపర్‌సిక్స్‌పథకాలన్ని విజయవంతంగా అమలు చేశామన్నారు.కూటమి ప్రభుత్వంపై,రాష్ట్రప్రజలపై ఆ ఏడు కొండల వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తుందని వెల్లడించారు.

# స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది



పెరవలి,మేజర్‌న్యూస్ : స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా సమాజమంతా ఆనందంగా ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్' పథకాన్ని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం అని ఆయన జన్మదినం సందర్భంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉంది అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబరు 2 వ తేదీ వరకు చేపట్టనున్న ప్రత్యేక వైద్య శిబిరాల లో ప్రత్యేకంగా స్త్రీలకు అన్ని రకాల వైద్య సేవలు క్యాన్సర్ స్క్రీనింగ్ వంటివి చేస్తారని వీటిని మహిళలందరూ వినియోగించుకోవాలని కోరారు.

దీనిలో భాగంగా తల్లిబిడ్డల ఆరోగ్యం,టీకాల కార్యక్రమం, పోషన్ అభియాన్, యువతుల ఆరోగ్యం(రక్త హీనత, నెలసరి పరిశుభ్రత ), అంటువ్యాధుల నివారణ, క్యాన్సర్ వ్యాధుల నిర్ధారణ, క్షయ నిర్ధారణ, మానసిక ఆరోగ్యం మొదలగు ప్రత్యేక పరీక్షలు ఉచితంగా నిర్వహించి, ఉచిత పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుంది కావున ప్రతి ఒక్క మహిళ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెరవలి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న పెరవలి మండలం లైన్స్ క్లబ్ సభ్యులు కూడా ఈ శిబిరాలకు సహకారం అందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని వైద్య సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో
## "భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా " రక్తదాన శిబిరం"


గండేపల్లి, మేజర్ న్యూస్ : స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఎన్.ఎస్.ఎస్.,యన్ సీ సీ విభాగాలు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినాన్ని పురస్కరించుకుని తమ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించామని, ఈ కార్యక్రమానికి డా. వైడి.రామా రావు, ఛైర్మన్-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,కాకినాడ మరియు డా.డి రాంమోహన్ ప్రసాద్,మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగిందని ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డా.పి.కృష్ణారావు తెలియచేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్. మరియు యన్ సీ సీ విభాగాల వారు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,కాకినాడ వారు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామని పేర్కొన్నారు. తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్. మరియు యన్ సీ సీ విభాగాల వారు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల వల్ల వివిధ లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతోందని, అత్యవసర పరిస్థితులలోనూ ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తం వారిని ఆదుకుంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా.జి నరేష్ పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. రాజశేఖర్ ఫణీంద్ర, యన్ సీ సీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.ఆదినారాయణ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్



లుగా మరియు కళాశాల విద్యార్థి కో ఆర్డినేటర్ లు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందం 129 మంది విద్యార్థులకు, అధ్యాపకులకు మరియు సిబ్బందికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి 93 మంది నుండి రక్తమును సేకరించారు. రక్తదాన కార్యక్రమంలో సహాయ సహకారాలు అందిస్తున్న కళాశాల మేనేజ్మెంట్ కి, సిబ్బందికి, సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న విద్యార్థులకు మరియు రక్తదానం చేసిన వారికి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కాకినాడ వారికి తమ కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎట్టకేలకు అడ్డతీగల రహదారికి మోక్షం

- స్పందించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- తక్షణమే పనులు చేపట్టాలంటే ఆదేశాలు జారీ



ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : ఏలేశ్వరం నుండి గిరిజన ప్రాంతాలను కలిపి అడ్డతీగల ప్రధాన రహదారి శిథిలాస్తు చేరుకుని దశాబ్దాలు కాలం గడుస్తున్న ఎప్పటి వరకు ఏ ప్రభుత్వం స్పందించలేదు. దీనిపై అనేక రూపాలలో నిరసనలు విలువ ఇచ్చిన గత ప్రభుత్వ స్పందించలేదు. ఎట్టకేలకు మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించిన ఉపముఖ్యమంత్రి తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టాలంటే ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

ఏలేశ్వరం నుండి అడ్డతీగల వెళ్లే ప్రధాన రహదారి10.541 కిలోమీటర్లు మేర పూర్తిగా స్థితులు చేరుకొని గుంతలమేయంగా మారింది. దీనికిగాను నిధుల నుంచి రాధార నిర్మాణం చేపట్టేలా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అనేకమార్లు అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యమైంది.

ఎట్టకేలకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందనతో దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం దొరికింది. కాగా బుధవారం ఉదయం నుంచి ఏలేశ్వరం శివారు రమణయ్యపేట గ్రామం గోతులను గ్రావెల్ మట్టితో నింపి మరమత్తు పనులను ప్రారంభించారు. ప్రజా సమస్యలపై స్పందించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు గిరిజన ప్రాంతాల ప్రజలతోపాటు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్.బి.కొత్తూరులో పోషకాహార అవగాహన కార్యక్రమం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, ఆర్.బి. కొత్తూరు గ్రామంలో ఐసిడిఎస్ పరిధిలో ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు పోషణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ టి.వి.రమణమ్మ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం, పోషకాహార ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఎంసి ఛైర్మన్, గ్రామ సర్పంచ్ అద్దాల మరియమ్మ, ఎంపిటిసి లక్ష్మీ, పలువురు గ్రామ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దీనిలో భాగంగా కాండ్రకోట పిహెచ్‌సి వైద్యులు డా.చంద్రకిరణ్‌బాబు, డా.ఉష ప్రియదర్శినిలు శిబిరంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం ఎంపిడిఓగా కె.వి.సూర్యనారాయణ

- ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలుసుకున్న డిప్యూటీ ఎంపిడిఓ, కార్యాలయ సిబ్బంది, సెక్రటరీలు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.వెంకట సూర్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, ఏఓ సత్యనారాయణమూర్తి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ సూర్యనారాయణ, ఎంపిపి పెంకే సత్యవతిను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో
## మహిళా ఆరోగ్యంపై సదస్సు



గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల, మహిళల ఆరోగ్యం పై ఒక సెమినార్‌ను నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డాక్టర్ నిమ్మకాయల సుజనా, ఎం.ఎస్ (ఓబ్జీ & గైనకాలజీ), కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్, కాకినాడ, "మెన్స్ట్రువల్ హైజీన్ మరియు జూబా పై అవగాహన" అనే అంశంపై విలువైన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు మరియు మహిళా బోధకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, మాసిక చక్ర సమయంలో అనుసరించాల్సిన శుభ్రత పద్ధతులు మరియు జూబా పై అవగాహన పొందారు. విద్యార్థులు వ్యక్తిగతంగా డాక్టర్‌తో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం పొందారు. విశ్వవిద్యాలయం నిర్వాహకుల తరపున ఫార్మసీ కళాశాల డీన్ డాక్టర్ డి.సతీష్ కుమార్ ఈ విలువైన అనుభవాన్ని కల్పించినందుకు మెడికవర్ హాస్పిటల్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన వేడుకలు

- నిడదవోలు లయన్స్‌క్లబ్‌లో అట్టహాసంగా పుట్టిన రోజు వేడుకల నిర్వహణ
- వేలాదిగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన కూటమి శ్రేణులు జనసైనికులు, అభిమానులు
- కార్యక్రమానికి హాజరైన తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు
- పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్



పెరవలి,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన వేడుకలు సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం నిడదవోలు లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. వేలాదిగా తరలివచ్చిన కూటమి శ్రేణులు, జనసైనికులు, అభిమానులు మంత్రి దుర్గేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నవరప్పాడు జనసైనికులు తెచ్చిన భారీ కేకును నిడదవోలు జనసేన నాయకులు తెచ్చిన భారీ కేకును కట్ చేసి మల్లేశ్వరం జనసైనికులు తెచ్చిన భారీ ఎర్ర గులాబీల గజమాలను మంత్రి దుర్గేష్ కి వేసి జనసేన నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి తాడేపల్లి గూడేం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, జనసేన నాయకురాలు ప్రియ సౌజన్య, నిడదవోలు మున్సిపల్ చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ, రంగా రమేష్, పెప్పర రవికుమార్, పోలిరెడ్డి వెంకటరత్నం మరియు పలువురు కౌన్సిలర్లు మూడు మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు విజ్జేశ్వరం నుండి నిడదవోలు వరకు ర్యాలీగా వచ్చిన మంత్రి కందుల దుర్గేష్ లయన్స్ క్లబ్ కు చేరుకోగానే సర్వమత ప్రార్థనలతో జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఆ తర్వాత వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అభిమానులు జనసేన పార్టీ గుర్తుతో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసిన మంత్రి దుర్గేష్ వేడుకలపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో పర్యాటక మంత్రి అంటే ఎప్పుడూ బూతులే మాట్లాడేవారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పర్యాటక శాఖను ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ కృషిని పలువురు కొనియాడారు. వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ ఆప్యాయంగాపలకరించడం ఆకట్టుకొన్నది. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలన,15 నెలల కాలంలో మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలులో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, జై కందుల పేరుతో మార్మోగిన పాటలు ప్రతి ఒక్కరినీ ఆకర్షించాయి.

# కింద్రలో కీళ్ళ వాపులు,జ్వర బాధితులు 300 మందికి వైద్య సేవలు

-సేవలు అందించిన గోకవరం ఆదిత్య మల్టీ సూపర్ స్పెషాలిటీ



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని కింద్ర గ్రామంలో కీళ్ళ నొప్పులు, కాళ్ళ వాపులు, జ్వరంతో బాధపడుతున్న 300 మందికి బుధవారం గోకవరం ఆదిత్య మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.వైద్య నిపుణులు డాక్టర్ జార్జి ముల్లర్, శివ మోహన్ లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు అందజేశారు. అవసరమైన వారికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు.తీవ్ర నొప్పులతో బాధపడుతున్న కొందరిని గోకవరం తీసుకు వెళ్లడం జరిగింది.కింద్ర,లాగరాయి,లబ్బర్తి గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య సేవలు పొందారు.కింద్ర,లాగరాయి సర్పంచులు బూసరి సత్యనారాయణ,మిరియాల గనిలక్ష్మిలు వైద్య శిబిరానికి వచ్చిన వారికి పులిహార,వాటర్ ప్యాకెట్‌లు అందజేశారు.. హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ డి సతీష్ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానిక నాయకుడు గంపా నాగరాజు పాల్గొనగా స్థానిక యువకులు, వాలంటీర్లు సేవలు అందించారు.

# మానవ దేహానికి వెలుగు కళ్ళు - చిన్న సమస్య వచ్చినా నిర్లక్ష్యం వద్దు



- ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

కె.గంగవరం,మేజర్‌న్యూస్ : మానవ శరీరంలోని జ్ఞానేంద్రియాలలో అతి ప్రాముఖ్యమైనవి నయనాలు అని వాటిని సంరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారి తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కె గంగవరం మండలం మసకపల్లి గ్రామంలో జన మిత్ర అధ్యక్షులు, కూటమి పార్టీ నాయకులు రవ్వా భూషణం ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి కపిలేశ్వరపురం వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిగా దేహానికి ఎంతో విలువైన కళ్ళను కాపాడుకోవాలని సూచించారు. కళ్లకు ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బందిని, జన మిత్ర అధ్యక్షులు రవ్వా భూషణంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వైద్య శిబిరంలో పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. వీరిలో పదిమందికి కేటరాక్ట్ ఆపరేషన్లు, 20 మందికి కళ్ళ అద్దాలు ఇచ్చేందుకు వైద్యులు నిర్ణ రించారు. ఈ వైద్య శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పద్మ, విజయ్ సునంద్, నగేష్, కొండలరావు, వెంకటేష్, రవి, దుర్గాప్రసాద్ కూటమి పార్టీ నాయకులు చోడి శివకేశ్వరరావు, మాజీ సర్పంచ్, సొసైటీ అధ్యక్షులు గద్దం బన్నీ, కొమ్మన పండు, చిల్లి నాగేశ్వరరావు, నామాడి సుబ్బారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్య పనులు

- సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన అధికారులు



కొత్తపేట,మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులను బుధవారం చేపట్టారు. గ్రామాల్లో దోమలు విజృంభిస్తున్నాయి.ఇటీవల వర్షాలు కురవడంతో దోమల వృద్ధి వేగంగా జరుగుతోంది.అంతే కాకుండా పారిశుధ్య పనులు లోపించడంతో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదరాలు, పేరుకుపో యాయి.దీంతో గుంపులు గుంపులుగా పుట్టుకొచ్చి దోమలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి.ఈ సమస్యను దోమలతో ప్రజలు బెంబేలు అనే శీర్షికతో సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి కొత్తపేట ఇంఛార్జి ఈఓపిఆర్డీ సత్తిబాబు స్పందించారు. వెంటనే గ్రామాల్లో పారిశుధ్య పనులు చెప్పట్టాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు అలాగే ముగ్గు,బ్లీచింగ్,దోమల మందు పిచికారీ చేశారు.ఎక్కడికక్కడ డ్రైనేజీల పూడిక తీయడం,నీరు నిల్వ ఉండకుండా ఉండేదుకు చర్యలు తీసుకున్నారు. ఈ సమస్యపై అధికారులు స్పందించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పీబి దేవంలో 66వ శరన్నవరాత్ర మహోత్సవములకు రాట ముహూర్తం



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో గల శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 66వ శరన్నవరాత్ర మహోత్సవాలు అంకురార్పణగా ఉదయం 9-20 ని.లకు రాట ముహూర్తం చేసినట్లు సమితి అధ్యక్షులు తోటకూర గంగాధర్ తెలిపారు. సమితి గౌరవ సభ్యులు తోటకూర సాయి రామకృష్ణ పందిరి రాట వేసి అంకురార్పణ చేశారు. కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ వేదమంత్రాలతో పూజా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ది.22-9-2025 సోమవారం నుండి 02-10-2025 గురు వారం వరకు నవరాత్రులు జరుగుతాయని, ఇందు ప్రతీరోజు ఏకవార రుద్రాభిషేకం, లలితా సహస్ర నామాలతో కుంకుమార్చనలు జరుగుతాయని తెలిపారు. విధులు నిర్వహించడం విశేషం ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మకృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథం, సభ్యులు చందవోలు వీరవెంకట సత్యనారాయణ మూర్తి (సత్తిపండు),ఆచంట సత్యనారాయణ, నువ్వుల వెంకటరాజు, నువ్వుల బాబ్జి, నువ్వుల సూర్యచంద్రరావు, తోటకూర సాంబశివరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నాలుగు రోజులు విఆర్ఏల ధర్నా

- తహశీల్దార్ వెంకటలక్ష్మికి వినతిపత్రం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు ఈ నెల 18, 19, 20, 22 తేదీలలో ధర్నా నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం మండల వీఆర్ఏల కమిటీ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మికి, ఎన్సై వి.మౌనికకు వీఆర్ఏలు అందరూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు తెలుపుతూ పేస్కేలు అమలు చేయాలని, వీఆర్ఏలకు వీఆర్వో, అటెండర్, వాచ్‌మెన్, డ్రైవర్లుగా పదోన్నతి కల్పించాలని, నామిని వీఆర్ఏలను క్రమబద్దీకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్ల అబ్బులు, దువ్వా వీరబాబు, సుందరపల్లి రామలింగేశ్వరరావు, నూకతట్టు వెంకటరమణ, చింతపల్లి సాయిపవన్, పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస యోజన అగ్నికర్ 2025 - అర్బన్ 2.0 బ్రోచర్ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస యోజన -అర్బన్ 2.0 అంగీకార బ్రోచర్‌ను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంతింటి కల సాకారం కానుందన్నారు. ఇందుకు సంబంధించి లబ్ధిదారులు అక్టోబర్ 31 లోగా వారి అంగీకారం తెలియ చేయాలని పేర్కొన్నారు.

జిల్లాలోని 3 పట్టణాల్లో ఈ దశలో మొత్తం 757 క్రొత్త ఇళ్లు మంజూరయ్యాయన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ - 465, కొవ్వూరు అర్బన్ - 172 , నిడదవోలు అర్బన్ - 120 ఉన్నట్లు తెలిపారు. ఒక్కో యూనిట్ విలువ రూ.2.50 లక్షలు కాగా, అందులో రూ.1.50 లక్షలు కేంద్రం మరియు రూ.1.00 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. , ప్రధానమంత్రి ఆవాస యోజన - అర్బన్ 1.0లో ఇప్పటికే 3 మున్సిపాలిటీలలో వివిధ దశల్లో ఉన్న 4,932 ఇళ్ల పనులను 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించిందన్నారు. అలాగే త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాలలో భాగంగా జిల్లా కు నిర్దేశించిన 10,794 గృహాలు నిర్మాణాలు పూర్తి చేయాలని, ఆమేరకు సన్నద్ధం కావాలని సూచించారు. 2025 సెప్టెంబర్ 4 నుండి అక్టోబర్ 31 వరకు కొనసాగనున్న ఈ ప్రచార ప్రధాన లక్ష్యాలు ప్రజల్లో అవగాహన పెంచడం, దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడం, ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయించడం మరియు ప్రత్యేక దృష్టి సమూహాలకు ముఖ్యంగా పట్టణ వాసులకు గృహ ప్రయోజనాలను అందించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

ఈ ప్రచారంలో భాగంగా కమ్యూనిటీ భాగస్వామ్యం, రుణ మేళాలు వంటి కార్యక్రమాలు, అలాగే "పీఎం ఆవాస్ మేళా - షెఫీ" (ఆవాస్ ఫేర్) నిర్వహణ ద్వారా విస్తృత స్థాయిలో పాల్గొనడం మరియు లబ్ధి చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శవన్. బుజ్జి, రాజమహేంద్రవరం, కొవ్వూరు మున్సిపాలిటీల కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఐ టి పర్సన్, హౌసింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తడిచెత్త, పొడిచెత్త నిర్వహణపై అవగాహన



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : మెరుగైన పారిశుద్య నిర్వహణలో భాగంగా తడి-పొడిచెత్త వేరు చేయడంపై డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి బుధవారం మండలంలోని తిరుపతి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పంచాయతీలో పారిశుద్య పనులు పరిశీలించారు. ఇంటింటికి చెత్త సేకరణ నుంచి తడి-పొడి చెత్త వేరే చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంటి స్ధాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరి బాధ్యత అవసరమని ఆయన తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతీఒక్కరూ ముందుకు వస్తే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్ధులకు అవగాహన కల్పించి, పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు. గ్రామంలో పలు వీధులలో ఆయన తిరిగి చెత్త సేకరణను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, పంచాయతీ, పారిశుద్య సిబ్బంది ఉన్నారు.

# మహిళలకు ఉచిత వైద్య ఆరోగ్య సేవలు..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** మహిళలకు మెరుగైన వైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం పేరిట నూతన కార్యక్రమం ప్రారంభించాయి. ఈ కార్యక్రమం ఈనెల 17 నుంచి అక్టోబరు 2 వరకూ నియోజకవర్గాల పరిధిలో అర్బన్,రూరల్ ప్రభుత్వ ఆసుపత్రిలలో సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామంలో ఎస్ ఎన్ ఎస్ పి ఏ స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభయాన్ అను మెగా వైద్య శిబిరాన్ని జె అన్నవరం పి.హెచ్.సి వైద్యులు సంతోష్ ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 13 మంది మహిళలు 14 రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి ఒక్కరిని వైద్యులు పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు సంతోష్ వినీల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలు తమ ఆరోగ్య సమస్యలను బయటకు చెప్పుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ రెండో తేదీ వరకు ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలు తమ ఆరోగ్య సమస్యలను వైద్య శిబిరం వద్దకు వచ్చి నిస్సంకోచంగా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సిహెచ్ఓ పి మాణిక్య కుమారి, మహిళ ఆరోగ్య పరిరక్షకు రాలు కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్, ఎమ్ ల్ హెచ్ పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పిఠాపురం మహారాజా కాకినాడ జిల్లాగా మార్పు చేయండి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాకు "పిఠాపురం మహారాజా కాకినాడ జిల్లా" గా మార్పు చేయాలని కాకినాడ జిల్లా వాసులందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపాలని పలు సంఘాల ప్రతినిధులు, నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు ప్రధమ సమావేశం స్థానిక శ్రీ సూర్యారాయ విద్యానంద గ్రంధాలయం నందు నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణ చేపట్టుటకు రాజా వారి జయంతి సందర్బంగా... అక్టోబర్ 5 వ తేదీన విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయుటకు సభ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో వెన్నపు చక్రధర్, కురుమళ్ళ రాంబాబు, కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్, పెమ్మరాజు సత్యారామచంద్రరావు, గట్టి శ్రీకృష్ణ దేవరాయులు, ఈగల త్రిమూర్తులు, చిన్నారి సతీష్, కొమనాపల్లి అప్పారావు, కె వి వి ఎస్ ప్రసాద్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ధవళేశ్వరంలో "స్వస్థ నారి - సశక్త్ పరివార్ అభియాన్" జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభం

**- జిల్లా వ్యాప్తంగా 421 ఆరోగ్య శిబిరాలు**
**- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు నిర్వహణా**
**- ఎంపీ పురంధరేశ్వరి**
**- కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** "స్వస్థ నారి - సశక్త్ పరివార్ అభియాన్" జిల్లా స్థాయి కార్యక్రమాన్ని బుధవారం ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, జాతీయ స్థాయి కార్యక్రమాన్ని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్‌లో, రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో ప్రారంభించారని, అదే తరహాలో జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వకారణమని పేర్కొన్నారు. మహిళలు మరియు గర్భిణీ స్త్రీల ఆరోగ్యం దేశ బలానికి పునాది అని, ఈ అభియాన్ ద్వారా ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, "స్వస్థ నారి - సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 421 ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయబడుతున్నాయని, వీటిలో పీహెచ్సీలు, సీహెచ్సీలు, జిల్లా ఆసుపత్రులు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు జరుగుతాయని వివరించారు. ఈ శిబిరాల ద్వారా ఎన్‌సీడి స్క్రీనింగ్, టిబి గుర్తింపు, రక్తహీనత నివారణ, సికిల్‌సెల్ స్క్రీనింగ్, గర్భిణీ - ప్రసవానంతర ఆరోగ్య పరీక్షలు, రోగనిరోధక టీకాలు, రుతుక్రమ ఆరోగ్య అవగాహన, పోషణ ప్రోత్సాహం, రక్తదానం శిబిరాలు, పీఎంజేఏవై ఆయుష్మాన్ కార్డుల పంపిణీ వంటి ప్రత్యేక సేవలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ను పరిశీలించిన వీసీ



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ విద్యార్థులకు నిర్వహించిన డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ పరిశీలించారు. యూనివర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బి. జగన్మోహన్ రెడ్డి, సంస్థ హెచ్.ఆర్ లక్ష్మీదుర్గ లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయం తరపున ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని వీసీ కోరారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో బి.ఎస్సీ/ఎం.ఎస్సీ లలో కెమిస్ట్రీ లేదా బయోటెక్నాలజీ చేసిన విద్యార్థులకు ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారని అన్నారు. ఈ డ్రైవ్ కు 86 మంది విద్యార్థులు హాజరుకాగా వారికి రాత పరీక్ష నిర్వహించి 54 మంది అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేశారని, తరువాత ఇంటర్వ్యూ నిర్వహించి తమ సంస్థలో ఉద్యోగాలు ఇస్తారని తెలియజేశారు. తరచూ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ డ్రైవ్ లు నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.పి. విజయనిర్మల మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక మెడికల్ క్యాంపులు ద్వారా మహిళలకు వైద్య సేవలు





రంపచోడవరం, మేజర్ న్యూస్ : విశ్వకర్మ జయంతి సందర్భంగా ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రోజు స్త్రీలు ఆరోగ్యకరంగా ఉండే విధంగా వైద్య సేవలందించడం జరుగుతుందని వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జనార్దన్ పేర్కొన్నారు. 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్' భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో మహిళలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది లైవ్ టెలికాస్ట్ ద్వారా తిలకించడం జరిగింది. ఈ సందర్భంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం నోడల్ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ ప్రతీ సచివాలయం పరిధిలోని గ్రామాలలో మహిళలు ఆరోగ్యంగా ఉండే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశొ ఎట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం ద్వారా ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. క్షయ వ్యాధి, రక్తహీనత, నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధికి స్క్రీనింగ్ చికిత్సపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రాంతంలో స్త్రీలు ఆరోగ్యకరంగా ఉండే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలన్నీ ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డియం అండ్ హెచ్ఓ డాక్టర్ దేవిడ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శిరీష, డాక్టర్ కేతరిన్, వైద్యా ఆరోగ్య శాఖ సిబ్బంది బి.డి.డి.ఎల్.యన్. దిలీప్, బి.మార్గదర్శి, వై.వెం కటేశ్వరరావు, ప్రసాద్, ఐటీడీఏ సిబ్బంది గొర్లె ఆనంద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి ప్రధానమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ హరీష్ మాధుర్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, బిజెపి నాయకులు నల్లా పవన్ కుమార్, యాళ్ళ దొరబాబు, అడబాల సత్యనారాయణ, మోకా సుబ్బారావు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రి రామస్వామి, మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, దున్నాల దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం లెక్కింపు

**– 27 రోజులకు 1.49 కోట్ల ఆదాయం**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. విశ్వేశ్వర స్వామివారి ఆలయ హుండీల నుంచి మొత్తం రూ.1,15,09,966లు ఆదాయం, అన్న ప్రసాదం హుండీల నుంచి రూ 34,11,312 ల ఆదాయం లభించింది. మొత్తం 27 రోజులకు రూ.1,49,21,278 లు నగదు తో పాటు 28 గ్రాముల బంగారం, 2 కేజీల 180 గ్రాముల వెండి కానుకలుగా లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. మొత్తం నాలుగు దేశాలకు చెందిన 45 విదేశీ కరెన్సీ నోట్లు సైతం లభించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపుకు పర్యవేక్షణాధికారిగా అమలాపురం దేవాదాయ శాఖ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, తనిఖీదారుగా టీ.వీ.ఎస్.ఆర్.ప్రసాద్, ఎం.సత్యనారాయణ, వెలిచేరు గ్రూప్ త్రీ దేవాలయాల తదితరులు వ్యవహరించారు. అర్చక స్వాములు, గ్రామస్తులు, పత్రికా ప్రతినిధులు, శ్రీవారి సేవకులు, దేవస్థానం సిబ్బంది, హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వస్థ్ నారి - సశక్తి పరివార్ అభియాన్



ఎటపాక, మేజర్ న్యూస్ : ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం చేపట్టిన కార్యక్రమం స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్. ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో గౌరీదేవిపేట గ్రామ పంచాయతీలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరీదేవిపేట పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు చిన రాము మాట్లాడుతూ గ్రామంలోని మహిళలందరూ ఆరోగ్యంగా ఉండాలని,మీకు ఎటువంటి వ్యాధులు రాకుండా మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ, మీ కుటుంబాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళమని సూచించారు.ప్రస్తుతం మనకున్న డాక్టర్లు 24 గంటలు పని చేస్తూ, ప్రభుత్వ హాస్పిటల్స్ మీద ఒక మంచి నమ్మకాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఇంతకుముందున్న డాక్టర్ల కంటే ఇప్పుడు పని చేస్తున్న డాక్టర్‌లు బాగా వైద్యం చేసి ప్రజల యొక్క మన్ననలను పొందారని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు. అంబులెన్స్ సౌకర్యం లేని కారణంగా ప్రజలు కొద్దిగా ఇబ్బంది పడుతున్నారని, దానిని పరిష్కరించాలని ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓని కోరారు. అనంతరం డాక్టర్ పుల్లయ్య మాట్లాడుతూ ఈ సమస్యను పరిష్కరించేలా చేస్తాను అని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులను తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు చిన్న రాము మరియు సర్పంచ్ ఉలవల శివ కనకరాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ పి.రమేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గౌరీదేవిపేట డాక్టర్ దేవినాగ్, డాక్టర్ శ్రీదేవి, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము, గ్రామపంచాయతీ సెక్రటరీ ఆర్.శ్రీలక్ష్మి, గ్రామ పెద్దలు బొమ్మగాని శ్రీను, మల్లెల లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.××

## ఉపాధ్యాయులను భోదనకు మాత్రమే పరిమితం చేయాలి

**– ఎస్‌టియు శేఖర్**





**రావులపాలెం,మేజర్‌న్యూస్:** పాఠాలు చెప్పడానికి నియమించబడ్డ ఉపాద్యాయులు ప్రశాంతంగా విద్యార్థులకు పాఠాలు చెప్పే వాతావరణం కల్పించాలని అధికారులను కోరుచున్నాం అని ఎస్టీయు శేఖర్ అన్నారు, ఎస్టీయు సభ్యత్వం నమోదు కేంపైన్ లో భాగంగా రావులపాలెం మండలం హై స్కూల్ అన్నింటా పర్యటించారు, దేవరపల్లి హై స్కూల్‌లో ఉపాద్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక రకాల విద్యేతర కార్యక్రమలతో విద్యార్థులకు పాఠాలు చెప్పే పరిస్థితులు లేవన్నారు, దయచేసి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలో చదవే పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు మనసు పెట్టి ఆలోచించి అస్సెస్మెంట్ టెస్ట్, వర్క్ బుక్, హ్యాండ్ బుక్,వివిధ రకాల యాప్‌లు, విద్యాశక్తి, స్వచ్ఛ పక్వాడ్ వంటి కార్యక్రమాలు నిర్వహణ నుండి ఉపాద్యాయులను తప్పించి భోదనకు మాత్రమే పరిమితం చేయాలని కోరి ప్రార్ధన చేస్తున్నాం అన్నారు.అలాగే ఉపాద్యాయులు డిఎ లు, పిఆర్‌సి, అరియర్స్, సంపాదిత సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి ఆర్థిక బకాయిలు కుప్పలుతెప్పలుగా పెరుకుపోయాయి, తక్షణమే చెల్లించం డానికి చర్యలు తీసుకోకపోతే ఫాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తి ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, మండలం అధ్యక్షుడు కె.కింగ్, ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాస్, పేచీటి శ్రీనివాస్, ఇమ్మనేయులు, శ్రీ రామ్, సిహెచ్.నాగేశ్వరరావు, కె.నారాయణ,జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వేటకు వెళ్లి మరణించిన మత్స్యకార కుటుంబాలకు పరిహారం అందించేందుకు చర్యలు

**– కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గడిచిన ఇదేళ్లలో కాకినాడ జిల్లాలో 18 మంది మత్స్యకారులు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించారని, గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా బాధిత కుటుంబాలకు తక్షణం పరిహారం విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి అచ్చెనాయుడు నాయుడు, మత్సశాఖ కమిషనర్‌కు లేఖలు రాసినట్లు ఎంపీ ఉదయ్ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు పరిహారం ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. పరిహారం కోసం మత్స్యకారుల కుటుంబాలతో పాటు, మత్స్యకార నాయకులు వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేయగా, జిల్లా మత్స్యశాఖ అధికారులతో మాట్లాడి గత ఐదు ఏళ్లలో వేటకు వెళ్లి మరణించిన మత్స్యకారుల వివరాలు సేకరించడం జరిగిందన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు త్వరితగతిన పరిహారం విడుదలకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవ పూజలు



**కరప, మేజర్ న్యూస్ :** బుధవారం కరప మండలం పెనుగుదురు లో సృష్టికి మూల పురుషుడైన విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవ పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ యువతర సంక్షేమ సేవా సంఘం, కాకినాడ రూరల్ సంఘ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాస్, కార్యదర్శి కోచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. పంచముఖ బ్రహ్మ, మను, మయ, తృష్ణ, శిల్ప, విశ్వజ్ఞ అయినటువంటి, సృష్టికి మూల పురుషుడైన శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవ పూజ నిర్వహించారు. వివిధ గ్రామాల నాయకులతోపాటు జనసేన నాయకులు బండారు మురళి, వైసీపీ నాయకులు బండారు సతీష్, విశ్వబ్రాహ్మణులు నాయకులు పాల్గొని విశ్వకర్మ జయంతి విశేషాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ‘స్వస్థ నారి – శక్తివంతమైన కుటుంబం అభియాన్’ కార్యక్రమం ప్రారంభం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర అధికారుల ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ, మహిళా సాధికారత కోసం మరియు ఆరోగ్య సహిత స్త్రీ శక్తి పెంపొందించడానికి భారత ప్రభుత్వం ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ‘స్వస్థ నారి – శక్తివంతమైన కుటుంబం అభియాన్’ కార్యక్రమాన్ని బుధవారం యు.పి.హెచ్.సి ప్రకాశం స్ట్రీట్, కాకినాడలో ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని అన్ని గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు మరియు పారా మెడికల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం నిర్వహణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా ఆసుపత్రుల కో ఆర్డి నేటర్ మరియు ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రి సమన్వయంతో జరుగుతుందని ఈ వైద్య శిబిరాల నిర్వహణ సంబంధిత ఆరోగ్య కేంద్ర/ ఆసుపత్రి వైద్యాధికారులు నేత్రత్వంలో నిర్వహించబడుతుందని అంతే కాకుండా జిల్లా మండల మరియు గ్రామ స్థాయిలో వైద్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయత్ రాజ్ శాఖ మునిసిపల్ శాఖ, డిఆర్‌డిఏ మొదలగు శాఖల సమన్వయంతో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించ బడుతుందని కాకినాడ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. జె. నరసింహ నాయక్ తెలిపారు.ప్రత్యేక వైద్య శిబిరాలలో మహిళలలో గుండె జబ్బులు, మధుమేహం, నోటి కాన్సర్ మరియు గర్భాశయ కాన్సర్ లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్స లను మరియు రెఫరల్ సేవలను అందించడం జరుగుతుందని, మహిళలు మరియు కిషోర బాలికలలో రక్త హీనతను గుర్తించి తగిన చికిత్సలను చేయడం, గర్భవతులను పరిక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తల ను గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం, పిల్లలలో సికిల్ సెల్ అనీమియా గుర్తించి అవసరమైన వారికి చికిత్స చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రారంభ కార్యక్రమంలో జి.జి.హెచ్. సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి, ఆర్.ఎం.సి. ప్రిన్సిపాల్ డా. విషు వర్ధన్, ఐ.ఎం.ఎ ప్రెసిడెంట్ డా. మోక పవన్ కుమార్, ఐ.ఎం.ఎ సెక్రెటరి డా. సి.హెచ్. కిరణ్, డి.ఐ.ఒ డా. కె.వి.సుబ్బరాజు, డా. వి.అరుణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్‌సిడి–ఆర్‌బిఎస్‌కె) నోడల్ ఆఫీసర్, కమీషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, విజయవాడ నుండి డిస్టేట్ నోడల్ ఆఫీసర్, ఎన్.యు.హెచ్.ఎం శేషా రెడ్డి, చైల్డ్ హెల్త్ మోనిటరింగ్ ఆఫీసర్ డా. విజయ్ న్యూరో హెల్త్ డా. కార్తీక్, యు.పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డా. బండారు రవి కుమార్, డిప్యూటీ డెమో కె.సూర్య చంద్ర రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ˇ వన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు



**– పోలీసులకు ఫిర్యాదు చేసిన పిఠాపురం జనసేన నాయకులు బి.యన్ రాజు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత, పిఠాపురం శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ మరియు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ... పిఠాపురం జనసేన నాయకులు బి.ఎన్.రాజు పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ పై మరియు కాకినాడ జిల్లా అభివృద్ధి కొరకు నిరంతరం పరితపిస్తున్న ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పై సామాజిక మాధ్యమాలలో... బొజ్జ ఐశ్వర్య అనే మహిళ అనుచిత వ్యాఖ్యలు చేయడం, కించపరిచే విధంగా మాట్లాడడం... జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తగా దళిత నాయకులు గా ఉన్న తనను మరియు జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను ఎంతో ఆవేదనకు గురిచేసిందని అన్నారు. తమ అధినేతపై మరియు తమ నాయకుడి పై చెప్పలేని మరియు రాయలేని భాషలో ఆ మహిళ చేసిన అత్యంత జుగుప్సాకర వ్యాఖ్యలను జనసేన పార్టీ సైనికుడిగా... దళిత నాయకులు గా ఖండిస్తున్నానన్నారు. సదరు మహిళా బొజ్జా ఐశ్వర్య అనే మహిళపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నానన్నారు. లేని యెడల రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున పోరాటం మొదలు పెడతామని హెచ్చరించారు.

# విశ్వాన్ని సృష్టించిన ఇంజనీరే విశ్వకర్మ

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** విశ్వాన్ని సృష్టించిన ఇంజనీరే విశ్వకర్మ అని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పేర్కొన్నారు. బుధవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ విశ్వకర్మ జయంతోత్స వాలను స్థానిక కలెక్టరేట్ నందు అధికారులు కుల పెద్దలతో ప్రభుత్వపరంగా ఆయన చిత్రపటానికి పూల దండలు అలంకరించి పుష్పగుచ్చాలతో నివాళు లర్పించి నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి పనికి విశ్వ కర్మ ప్రేరణ ఉందని స్ఫూర్తి ప్రదాత విశ్వకర్మ మహర్షి చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. వాస్తు శిల్పి, యంత్ర పరికరాలు ఆవిష్కరణలతో ప్రపంచ శిల్పిగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. రైతు అన్నాన్ని అందిస్తాడని, కార్మికుడు శ్రమ ద్వారా ఉత్పత్తులను తయారు చేస్తారని, శిల్పి తన కల ద్వారా సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడుతూ ప్రేరణగా నిలుస్తారని, సమాజంలో నూతన ఆవిష్కరణలకు ఉపయోగపడే పనులను విశ్వకర్మ స్ఫూర్తితో చేపట్టాలని ఆమె సూచించారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా ప్రపంచ సృష్టికర్తగా పరిగణిస్తారన్నారు. కృష్ణుడు పాలించిన పవిత్రమైన ద్వారకా నగరా న్ని పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించ డంతోపాటుగా దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను విశ్వకర్మ తయారు చేశాడన్నారు. దివ్య వడ్రంగి అని కూడా విశ్వకర్మను పిలుస్తారన్నారు. నేడు ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన రోజనీ, విశ్వకర్మ జయంతి సందర్భంగా ఉత్పత్తి రంగ, ఇంజినీర్లు, కార్మికులు, ఆర్కిటెక్ట్‌లు ఘనంగా చేసు కునే పండుగన్నారు. ఫ్యాక్టరీలు, వర్క్ షాపుల్లో ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. ప్రవచనకారులు విశ్వకర్మ అంటే దేవ శిల్పి విశ్వకర్మ గురించే ప్రస్తావించడం మనం ప్రసార మాధ్యమాలలో చూస్తామని, దేవ శిల్పి విశ్వకర్మ పురాణ సాహిత్యంలో దేవతల శిల్పాచార్యుడు, అష్ట వస్తువులలో ప్రధానుడని, యోగ శిద్ధి దంపతుల కుమారుడైన విశ్వకర్మ స్వర్గ, నరక, వైకుంఠ, అసురావతి ద్వారక లంకా పట్టణం వంటి నగరాలను, దేవతలకు వజ్రాయుధము వంటి అయుధాలను సృష్టించాడన్నారు. ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టి కర్తగా పేరుగాంచిన విశ్వకర్య భగవానుని జన్మదినాన్ని విశ్వకర్మ జయంతిగా రాష్ట్ర పండుగగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. విశ్వకర్మ పూజ రోజు హిందువులలో గొప్ప మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. గ్రంధాల ప్రకారం, విశ్వకర్మ బ్రహ్మ దేవుని కుమారుడనీ భగవంతుడు విశ్వకర్మ ద్వారకా నగరిని సృష్టించాడన్నారు. అతను కూడా బ్రహ్మదేవుడికి విశ్వ నిర్మాణంలో సహాయం చేశాడన్నారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పి.జ్యోతిలక్ష్మి దేవి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు, కుల పెద్దలు ఏ.వేణుగోపాల్, పిచిదంబరాచారి, బి.మణి శ్రీకాంత్, వి.సత్యనారాయణ, పి.వెంకట రమణ, బి.ప్రకాష్, కే.రమణ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు పీపుల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలంలోని చిన్నశంకర్లపూడి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో, కూలిపని చేసుకుని జీవనం సాగించే ఆరు కుటుంబాల ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. కాకినాడకు చెందిన పీపుల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు, ఆ ఆరు కుటుంబాలలోని ఒక్కొక్క సభ్యునికి 5000 రూపాయలు చొప్పున మొత్తం 6 కుటుంబాలకు కలిపి 85,000 రూపాయలు చెక్కుల రూపంలో బుధవారం ఉదయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా టీం సభ్యుల అందరి సహకారం మరియు వినోద్ భూషణ్ మరియు ఆయన స్నేహితుల సహకారం (రూ. 8,800)తో ఈ మొత్తాన్ని అందజేస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు సురేఖ, సత్య వర ప్రసాద్, పవన్ కుమార్ మరియు అప్పారావు పాల్గొనడం జరిగింది.

# భక్తుల మనోభావాలను గౌరవించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆలయ కమిటీలు భక్తుల మనోభావాలు గౌరవిస్తూ, దేవునియందు విశ్వాసంతో సేవలు అందించాలని కాకినాడ నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బచ్చు శేఖర్ అన్నారు. స్థానిక వెంకట్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నూతన పాలకవర్గం బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా జ్యోతుల వెంకట ప్రసాద్, ఇజ్జవరపు సత్యనారాయణ మూర్తి, కొల్లు లక్ష్మీ కుమారి, చికోటి శ్రీలక్ష్మి, గన్ని సత్యనారాయణ చౌదరి, మాధవరపు పట్టాభిరామయ్య, గంజా ఓమ్ నమశ్శివాయ, మారిశెట్టి రాజ్యలక్ష్మి, ఆలమూరి లక్ష్మీ సభ్యులుగా ప్రమాణం చేశారు. పలువురు నూతన కమిటీని అభినందించారు. కార్యక్రమంలో ఈవో ఎంవీవీ. సత్యనారాయణ, నగర ప్రముఖులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయం వద్ద ముహూర్తం రాట



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేవీ నవరాత్రులు పురస్కరించుకొని గాంధీనగర్ రైతుబజార్ ఆవరణలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం ముహూర్తం రాట ఉదయం 9:15 నిమిషాలకు మాజీ కార్పొరేటర్ దండు మహంతి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చుట్టుపక్కల ఉన్న పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే అమ్మవారి ఆలయానికి సింహద్వారం చేయించేందుకు కర్రి చిన్నబాబు ముందుకు వచ్చారు. ఇప్పటికే అమ్మవారికి కొందరు భక్తులు సహాయ సహకారాలతో వెండి కవచం, వెండి మకర తోరణం, ఇంకా ఆలయంలో కావలసిన వస్తువులు సమకూరినట్టు ఆలయ ప్రధాన అర్చకులు శేషు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.నాగేశ్వర రావు, శంకర్ నారాయణ, పి.నాగేశ్వరరావు, గుండు శ్రీనివాసరావు, కవికొండల భీమశంకర్, చలపతి, డిస్కో రాజు, పి.శివ పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్‌పై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు



- రాజకీయ ఎదుగుదల చూసి అక్కసుతో.. పిచ్చి ప్రేలాపనలు
- బీసీ, శెట్టిబలిజల సంక్షేమానికి మంత్రి సుభాష్ కృషి
- కూటమి ప్రభుత్వానికి అండగా శెట్టిబలిజలు
- నిరాధార ఆరోపణలు చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతాం
- మీడియా సమావేశంలో రామచంద్రపురం నియోజవర్గ శెట్టిబలిజలు

**ద్రాక్షారామం, మేజర్ న్యూస్** : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై అక్కసుతో అసత్య ప్రచారాలను చేయడంలో వైసీపీ నాయకులు విష వృక్షంగా తయారయ్యారని, వాస్తవాలు తెలుసుకోకుండా నిరాదార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని రామచంద్రపురం నియోజవర్గంలోని టిడిపి శెట్టిబలిజ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకే సాంబశివరావు, కే గంగవరం మండల మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రవికుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, శెట్టిబలిజల సంఘ నాయకులు వల్లు అర్జునరావు, వనుం వీరబ్రహ్మంలు బుధవారం ద్రాక్షారామంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శెట్టిబలిజల కుల ధ్రువీకరణ పత్రం విషయంలో గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పులు సవరిస్తూ మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని, ఈ విషయంపై అవగాహన లేకుండా వైసిపి నాయకులు కుల రాజకీయాలకు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ కొందరు వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి సుభాష్ చొరవతో సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి శెట్టిబలిజల కుల సర్టిఫికెట్ గతంలో మాదిరిగానే ఇచ్చేలా కృషి చేశారని, దీనికి శెట్టిబలిజలు అంతా ఆనందంగా ఉన్నారన్నారు. శెట్టిబలిజల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ కి లేదని విమర్శించారు. మంత్రి సుభాష్ రాజకీయ ఎదుగుదలను చూసి, ఓర్వలేనినంతో విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ గత ఐదేళ్లలో బీసీలకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. 15 మాసాల తర్వాత రామచంద్రపురం గుర్తు వచ్చిందా అంటూ ఎద్దేవా చేశారు. రాజకీయ భవిష్యత్తు కోసం చెప్పే పస లేని మాటలు, ప్రవచనాలు, నటనలు చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని వేణు తెలుసుకోవాలన్నారు. త్వరలోనే బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న ప్రభుత్వం కృషి చేస్తుందని, స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 34 శాతం ఉంటే దానిని వైసీపీ 24 శాతానికి తగ్గించి నేడు బీసీల పట్ల మొసలీ కన్నీరు కారుస్తు కుల రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆదరణ పథకాన్ని కూటమి ప్రభుత్వం 1000 కోట్లతో పున ప్రారంభించి బీసీలకు అండగా నిలబడిందన్నారు. కూటమి ప్రభుత్వానికి, మంత్రి సుభాష్ కు వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు. మంత్రి సుభాష్ గొప్ప మానవతావాదిగా ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా ఎంతో మందికి సహాయం చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు, 120 మంది నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నారని ప్రశంసించారు. నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు, మహిళల అభ్యున్నతి కోసం నైపుణ్య శిక్షణలు ఇస్తున్నారన్నారు. మంత్రి సుభాష్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని శెట్టిబలిజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనులు





- వాడపల్లిలో శరవేగంగా అభివృద్ధి పనులు
- అక్టోబర్ 10 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు
- తిరుమల తిరుపతి తరహాలో కంపార్ట్మెంట్ల ఏర్పాటు
- వివిధ అభివృద్ధి పనులను సమీక్షించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాలు కల్పనే లక్ష్యంగా పనులు చేస్తున్నామని శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం ఆయన ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ఆలయానికి కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు తో కలిసి ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. వకుళమాత అన్నదాన భవన కేంద్రం, కోనేరు, పార్కింగ్ తదితర ప్రదేశాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అన్నదానం కేంద్రం వద్ద భక్తులతో మాట్లాడి అన్న ప్రసాదాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాడపల్లిలో ఏడు శనివారాలు ఏడు ప్రదక్షిణల వెంకన్నను దర్శించుకోవడానికి తండోపతండాలుగా భక్తులు తరలివస్తున్నారన్నారు. గత శనివారం రెండవ శనివారం కావడంతో రికార్డ్ స్థాయిలో లక్షకు పైగా భక్తులు వాడపల్లి విచ్చేసారని తెలిపారు. రికార్డు స్థాయిలో ఆదాయం సైతం భక్తుల ద్వారా దేవస్థానానికి లభించినట్లు తెలిపారు. అశేషంగా తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ద్వార బంధాల వెడల్పు, కొత్తగా తీసుకొచ్చిన స్లాట్ విధానంతో గతంలో గంటలు వ్యవధి పట్టే దర్శనం ఇప్పుడు త్వరగా పూర్తవుతుందని అన్నారు. చంటిపిల్లలు, తల్లులకు సులువుగా దర్శనం చేసుకునేలా ఇప్పటికే ఒక స్లాట్ ఉందని త్వరలో మరో స్లాట్ మొదలవుతుందన్నారు. అక్టోబర్ 10వ తేదీ నుంచి స్వామివారికి బ్రహ్మోత్సవాలు జరగబోతున్నాయని తెలిపారు. తిరుపతి బ్రహ్మోత్సవాల తర్వాత మొదలయ్యే వాడపల్లి బ్రహ్మోత్సవాలకు సైతం పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అన్నారు. వాడపల్లిలో పెద్ద ఎత్తున జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడానికి అధికారులు, పెద్దలు విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. వకుళమాత అన్నదాన భవనాన్ని త్వరలోనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఇప్పటికే అన్నదాన భవనంలో సెంట్రలైజ్డ్ కిచెన్, డైనింగ్ మెటీరియల్స్ నిమిత్తం పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, భారతీయ విద్యా భవన్ వారు నిధులు అందించడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. పక్కనే ఒక డార్మిటరీ ఏర్పాటు కోసం అనుమతులు లభించాయని అన్నదాన కేంద్రం నిర్మాణం అనంతరం టెండర్లు పిలిచి రూ1.25 కోట్లతో డార్మటరీ పనులు సైతం మొదలవుతాయి అన్నారు. అన్నదాన భవన కేంద్రానికి మరోపక్క 54 గదులు, నాలుగు డార్మెటరీలతో రూ.12 కోట్లతో నిర్మించి తలబెట్టామని కమిషనర్ వద్ద పెండింగ్లో ఉందని తెలిపారు. అనుమతులు రాగానే యాత్రికులు నివాసం ఉండడానికి గదులు డార్మెటరీల నిర్మాణాలు సైతం మొదలుపెట్టడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. తిరుమల తరహాలో కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసి స్లాట్ల విధానంలో స్వామివారి దర్శనం భక్తులు చేసుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం రూ.14 కోట్ల నిర్మాణం వ్యయం అంచనాలతో కంపార్ట్మెంట్ల నిర్మాణానికి డిజైన్లు రూపొందుతున్నాయని తెలిపారు. ఈనెల 20వ తేదీన పలు అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచినట్లు ఆయన తెలిపారు. లక్షలాదిగా తరలి వస్తున్న భక్తులు ఏడు ప్రదక్షిణలు చేయడానికి నాలుగు మాడవీధులను వెడల్పు కూడా చేస్తామని తెలిపారు. రథ శాల నిర్మాణం త్వరలో చేపట్టబోతున్నామని, కోనేరు అభివృద్ధి పనులను పూర్తి చేయనున్నామని తెలిపారు. కొత్త పార్కింగ్ ఏరియా నుంచి ఏటిగట్టు మీదుగా రావులపాలెం గౌతమి బ్రిడ్జి వరకు రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే దీని కోసం నిధుల కోసం రుడాతో పాటు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ను నిధుల గురించి కోరడం జరిగిందన్నారు. టూరిజం ప్రాజెక్టులను సైతం ఏర్పాటు చేయడానికి ప్రోత్సాహకాలు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట కూటమి ముదునూరి రామభద్రిరాజు, కూటమి నాయకులు ఉన్నారు.

## ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా శ్రీ విరాట్ విశ్వకర్మకు గుర్తింపు

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలి



**కాకినాడ,మేజర్‌న్యూస్** :ప్రపంచపు తొలివాస్తుశిల్పిగా, సృష్టికర్తగా శ్రీ విరాట్ విశ్వకర్మ గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, డీఆర్వో వెంకటరావు, విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు హాజరై, శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలతో వేసి,ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌షణ్మోహన్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా దైవిక వాస్తుశిల్పిఅయిన విశ్వకర్మ పుట్టినరోజును రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. హిందూ సనాతన ధర్మం ప్రకారం దివ్య వడ్రంగిగా విరాట్ విశ్వకర్మ మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు పొందినట్లు ఆయన కొనియాడారు. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా శ్రీ విరాట్ విశ్వకర్మ పేరుగాంచారని ఆయన తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు సంబంధించి చేతి వృత్తులు చేసుకునే వివిధ వర్గాల ప్రజలకు నిర్దిష్టమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని, వెనుకబడిన వర్గాల ప్రజలందరు విశ్వకర్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, కాకినాడ డివిజన్ ఏబీసీ పి.రామకృష్ణ, కార్యాలయ పర్యవేక్షకులు యు.ఉమామహేశ్వరరావు,సీనియర్‌అసిస్టెంట్ కె.సూర్యశివ ప్రసాద్, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్ రావు, విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు, వెనకబడిన తరగతులు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాటపై కేసు నమోదు

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్** : మండల కేంద్రం ఆత్రేయపురంలో మంగళవారం రావిచెట్టు సెంటర్లో జరిగిన కొట్లాట కేసుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. వేగేశ్న వెంకట సత్య ప్రసాద రాజు, వేగేశ్న వెంకట కృష్ణంరాజు రావి చెట్టు సెంటర్లో ఘర్షణ పడి కొట్టుకున్నారు. ఇరువురు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయగా దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్**:రంపచోడవరంఎస్టీ నియోజకవర్గంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మోదీజన్మదినవేడుకలను పురస్కరించుకుని రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి చేతులు మీదగా గర్భిణీ స్త్రీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు), సీనియర్ నాయకులు ఈక బుల్లి కొండలు దొర, రంపచోడవరం మండలం బిజెపి అధ్యక్ష కార్యదర్శులు సోళ్ల విశ్వా రెడ్డి, సవర్ల అబ్బాయి రెడ్డి, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్, కుండ్ల కృష్ణా రెడ్డి, తుర్రం బాబురావు, పార్టీ నాయకులు కురసం వరలక్ష్మి, సారపు వీర ప్రతాప్ దొర, కారం చిన్నబ్బాయి, కొనుతురి రవి తేజ తదితరులు పాల్గొన్నారు.